సూర్య
www.suryaa.com
ఆదివారం
2.6.2024




## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి బాసటగా నిలిచిన

# తెలంగాణ కళారూపాలు



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య

## చైర్మన్‌తో ముఖాముఖి

**రాయలసీమలో రాష్ట్ర విభజన చట్టంలోని రాయలసీమ హామీలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. విభజన పూర్తయ్యి పది సంవత్సరాలు పూర్తవుతున్నా రాయలసీమ హామీలను అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారంటే రాయలసీమ ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. హామీలను అమలు చేయడం కాదు.. కనీసం వాటిని పలకాడనికి కూడా పాలకులు ఇష్టపడటం లేదంటూ మండిపడుతున్నాయి. ఈ విషయమై మీరేమంటారు. సర్**

**– వి. వినీతా రాజశేఖర్ – కర్నూలు**

అవును వినీతా గారూ "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన అనంతరం ఏర్పడిన ప్రభుత్వాలు–రాయలసీమ అభివృద్ధి అంశాలపై నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో మేధోమధనం జరిగింది. ఈ సందర్భంగా పాలకుల తీరుపై రాయలసీమ ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇందులో భాగంగానే "రాయలసీమ ప్రజల ఆశలు, ఆకాంక్షలను" నూతన ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి మెయిల్ ద్వారా తెలపారు. అక్టోబర్ 4, 2023 న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ వలన రాయలసీమ సాగునీటి హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని తెలిసినా కూడా ఈ అంశాలకు తమకు సంబంధమే లేనట్లుగా పాలకులు, ప్రధాన ప్రతిపక్షం వ్యవహరించడాన్ని ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. రాయలసీమ హక్కులు, ఆశలు, ఆకాంక్షల పట్ల తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోన్న ప్రభుత్వ వైఖరిపై రాయలసీమ సమాజం ఆందోళనలో ఉందని, నూతనంగా కొలువు తీరే ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని రాయలసీమ ప్రజా సంఘాలు ఆకాంక్షిస్తున్నాయని వెల్లడించాయి. ఈ విషయాన్ని నూతనంగా ఏర్పడే ప్రభుత్వం దృష్టికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తీసుకెళ్లాలని కోరారు. జూన్ 10, 2024 న నంద్యాల జిల్లా సంగమేశ్వరంలో సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన 8 వ వార్షికోత్సవంలో రాయలసీమ ప్రజాసంఘాలతో విస్తృత స్థాయి సమావేశం లో రాయలసీమ సమగ్రాభివృద్ధిపై రూపొందే నివేదికను మీకు, నూతనంగా ఏర్పడే ప్రభుత్వంలోని ముఖ్యమంత్రికి స్వయంగా అందచేయడానికి, చర్చించడానికి తమరు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. మరేం జరగనుందో చూడాలి

**పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను తమ భూభాగం కాదని దాయాది ఎట్టకేలకు అంగీకరించింది. పీఓకే విదేశీ భూభాగమని, దానిపై పాకిస్థాన్‌కు ఎలాంటి అధికార పరిధి లేదని కోర్టుకు స్పష్టం చేసిందని మీడియాలో కథనాలు వస్తున్నాయి. నిజమేనంటారా?**

**– మామిడి గోవిందరావు, హైదరాబాద్**

మీరు విన్న వార్తలు నిజమే గోవిందరావుగారూ... కశ్మీరీ కవి, జర్నలిస్ట్ అహ్మద్ ఫర్హాద్ షా కిడ్నాప్ కేసు విచారణ సందర్భంగా ఇస్లామాబాద్ హైకోర్టులో పాక్ అదనపు అటార్నీ జనరల్ ఈ మేరకు ప్రకటన చేయడం గమనార్హం. గత నెల 15న రావల్పిండిలో ఫర్హాద్ షాను ఆయన ఇంటి వద్ద పాక్ నిఘా వర్గాలు అపహరించాయి. ఇస్లామాబాద్ హైకోర్టులో షా భార్య పిటిషన్ వేయడంతో దీనిపై విచారణ జరుగుతోంది. శుక్రవారం నాటి విచారణలో భాగంగా ఫర్హాద్ షాను కోర్టు ఎదుట ప్రవేశపెట్టాలని జస్టిస్ మొహిసిన్ అఖ్తర్ కయానీ ఆదేశించారు.

దీనికి అటార్నీ జనరల్ బదులిస్తూ.. ఫర్హాద్ షా పీవోకేలో పోలీసుల కస్టడీలో ఉన్నారని తెలిపారు. కశ్మీర్ ప్రత్యేక రాజ్యాంగం, కోర్టులు కలిగిన విదేశీ భూభాగమని, అక్కడ పాక్ చట్టాలు చెల్లుబాటు కాబోవని ఆయన పేర్కొన్నారు. పాకిస్తాన్ కోర్టుల తీర్పులు పీవోకేలో విదేశీ కోర్టుల తీర్పులుగా పరిగణిస్తారు. దీనికి న్యాయమూర్తి కౌంటర్ ఇస్తూ.. పీఓకే విదేశీ భూభాగమైతే, పాక్ సైన్యం, పాకిస్థానీ రేంజర్లు ఆ ప్రాంతంలోకి ఎలా ప్రవేశించారని ఎదురుదాడికి దిగారు. పాకిస్థాన్ నిఘా సంస్థలు తరుచూ బలవంతపు అపహరణలు, కిడ్నాప్‌లకు పాల్పడుతున్నాయని జస్టిస్ కయానీ విమర్శించారు.

ధిర్‌కోట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నన్న పర్హాద్‌పై రెండు కేసులు ఉన్న విషయం విచారణ సందర్భంగా బయటపడింది. ఇక, పీఓకే భారత్ భూభాగమని, ఎప్పటికైనా దానిని స్వాధీనం చేసుకుంటామని కేంద్రంలోని బీజేపీ పదే పదే ఉద్ఘాటిస్తోన్న విషయం తెలిసిందే. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోనూ బీజేపీ అగ్రనేతలు దీనిని ప్రస్తావించారు. భారత్‌లో అంతర్భాగమని ఇటీవల కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఇక, కవి, జర్నలిస్ట్ అయిన ఫర్హాద్ షా.. పీఓకేలో హక్కుల కోసం పోరాటం సాగిస్తున్నారు. గతంలో జరిగిన ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు, ఉద్యమాల్లో ఆయన కీలకంగా వ్యవహరించారు. సైన్యంపై పదునైన విమర్శలతో గుర్తింపు పొందారు.

## లెజెండ్

# సేవా నిరతికి ప్రతిరూపం దుగ్గిరాల జీవితం

తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘ టితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధు డు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది. 1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శిం చి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల,



నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "%ఉష్ట్రవ వీఅతీతీశీతీ శీట +వర్‌బతీవ%," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది. 1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్ర రత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి.

'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు. తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్నదానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు. ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## నవ కవిత్వం

### పెట్టె తెరిస్తే...!!



వచ్చే ఓట్లు పోయినసారి
తప్పిపోయిన
నమ్మకాల్ని వెంటబెట్టుకు రావచ్చు
నాటి ప్రమాణ స్వీకారాల తర్వాత
చెరిగిపోయిన ప్రమాణాల్ని ఈ ఓట్లు
చూచిరాత రాయించొచ్చు
ఇంకిపోయిన నాటి అర్జీల కన్నీళ్ళు
ఊటబావిలా కొత్త ఓట్లయి
ఊరవచ్చు
నాడు బూజు పట్టిన ఆశలు నిల్వ
పట్టిన
ఆశయాలు నేడు కొత్త ఆకాంక్షల్ని
తొడుక్కుని
విస్మయపర్చేలా ఓట్ల వర్షమై
కురియవచ్చు
అప్పటి వాగ్దానాల సమాధుల్లోంచి
రంగు
రంగుల ఓట్లపూలు విరబూయవచ్చు
చప్పబడ్డ నాటి చప్పట్లు
కొనఊపిరితో లేచి
కొత్త ఓట్లయి మోతమోగిపోవచ్చు
అప్పటి సుపరిపాలన హామీ ఈసారి
ఓట్లతో
సార్థక్యం పొందొచ్చు.. నిజమై
నిప్పులా
మెరవొచ్చుజి
ఆ పెట్టె ఈ పెట్టె ఒకటి
కాకపోవచ్చు!
ప్రతి రంగు వెలిసిపోక పోవచ్చు
ప్రతి ఫలితం వెన్నులో దిగబడ్డ
పదును
ఖడ్గంతో చతికిలబడక పోవచ్చు
ప్రతి నమ్మకం వమ్మకం
కాకపోవచ్చు
ప్రతీది గారడీయే కాకపోవచ్చు
ఏమో ఈ సారి గుర్రం
ఎగరావచ్చు!?
పెట్టె బుట్టెడు ఫలాలతో పుట్టెడు
నిజాలతో
నిండి ఉండొచ్చు..!!

**– భీమవరపు పురుషోత్తమ్**
**9949800253**

## లేఖలు

**ముఖచిత్ర కథనం బాగుంది**

ప్రపంచంలో పురావస్తు ప్రదర్శన శాలలపై ప్రత్యేక వ్యాసం రాసిన రచయితకు గురించి విపులీకరిస్తూ ఆదివారం అనుబంధంలో సాగిన వ్యాసం చాలా బాగుంది. రచయితకు, ప్రచురించిన సంపాదక వర్గానికి ధన్యవాదాలు. ఈ తరహా మరిన్ని వ్యాసాలు ప్రచురించాలని కోరుకుంటున్నాం. ప్రచురించిన ఎడిటర్, యాజమాన్యాలకు ధన్యవా దాలు. సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఞతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుంటుంది. భాషను మర చిపోయి బావ దారిద్రంలో ఉన్న వారికి ఉపయోగ పడుతుందని నా మనవి.

**– వారాంతపు రజనీ, వరంగల్**
**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రాలలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్థవంతంగా వివరి స్తున్న విశ్లేషకులకు ధన్యావాదా లు. ప్రధానంగా థియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుం ది. . రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచ నలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**







## తాగుబోతులు



మొదలు సరదా
అలసట, ఆనందం
ఆటవిడుపు అలవాటు
అటుపిమ్మట వ్యసనం

నిషా నసాళానికి ఎక్కితే
నాగుపాము నడకలు
బిగిసుకుపోయి బ్రేక్ డాన్స్ లు
ఆగని నాగిని నాట్యాలు

జొల్లు మాటలు
సొల్లు కబుర్లు
వింటారో లేదో యని
పాడిందే పదిసార్లు పాడుడు

ఏడ్చెటోని ముందు నవ్వుడు
నవ్వే టోని ముందు ఏడ్సుడు
ఎక్కిరించెటోని ముందు
పండ్లు విరిగేటట్టు పడుడు

తాగి తాగి తందనాలాట
మాట తూలితే తన్నులాట

తనువు తూలుతూ తైతక్కలు
సోయి దప్పి సొమ్మసిల్లుడు


తాగుడుకు బానిసై
తలె చెంబులమ్ముడు
అడ్డమొచ్చినోళ్లను
అమ్మ నా బూతులు తిట్టుడు


తల్లిదండ్రులు తల్లడిల్లినా
పెళ్ళాం ఫికరు చేసినా
పిల్లలు ఫిర్యాదులు చేసినా
పట్టక పూటుగా తాగుడు

తాగి తాగి తనువు చిక్కి
తప్పటడుగులతో తవుస్తూ
ఆలి తాళికై తగాదాపడుతూ
తరం కాదని తనువు చాలిస్తూ
చిగురుటాకులా
రాలిపోతుండ్రు తాగుబోతులు

**డా.ఎడ్ల కల్లేశ్**
**9866765126**


ఫన్ చ్






# సూర్య బుడత




## ఒక్కొక్కదానికి ఖర్చు ఎంత?


రామయ్య రూ 4,25,320 ఇల్లు కట్టాడు. ఇంటి స్థలం ఖరీదు ఆ ఇంటి కైనా మొత్తం ఖర్చులో 43% సమానం. కరెంటు కి ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 18%, నల్లాలకు ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 9% మిగిలిన 30% ఇంటి కట్టుబడి కి ఖర్చు. అయితే స్థలం ఖరీదు, కరెంటుకి, నల్లాలకి, మరియు ఇంటి కట్టుబడి కి ఖర్చు ఎంత?

జవాబు: స్థలం ఖరీదు రూ. 182887.60, కరెంటు కి రూ. 76557.60, నల్లాలకు రూ. 38278.80, ఇంటి కట్టుబడికి రూ. 127596.00

చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201
అడిక్మెట్, హైదరాబాద్ 500044



## దారిని చూపండి



## అమాయకత్వం

భద్రపురం గ్రామంలో ఆనందాచారి అనే గురువు, భాస్కరం అనే శిష్యుడు ఉండేవారు. భాస్కరం చాలా అమాయకుడు. ఏ పని చెప్పినా సులువుగా అర్థం చేసుకోలేకపోయేవాడు. అయినా గురువుగారు శిష్యుడు అనాథ కావడంతో తన వద్దనే అట్టిపెట్టుకున్నాడు.


ఆనందాచారి కొత్త ఇల్లు కట్టుకుని గృహప్రవేశం చేశాడు. తర్వాత ఒక బండి తెచ్చి, బండిలో సామాన్లు పెట్టి శిష్యుడిని పిలిచి 'నాయనా! బండిలో సామాను తీసుకుని మనం కొత్త ఇంటికి వెళదాం! నేను బండి ముందు వెళుతుంటాను. నువ్వు బండి వెనుక నడుస్తూ కింద పడిపోయినవి తీసి బండిలో వేస్తూ ఉండు' అని చెప్పాడు 'అలాగే గురువుగారూ!' అన్నాడు భాస్కరం.

బండి బయల్దేరింది. ఆనందాచారి బండి ముందు వెళుతున్నాడు. భాస్కరం బండి వెనుక నడుస్తున్నాడు. బండి కొత్త ఇంటికి చేరుకుంది. సామాను దింపుదామని ఆనందాచారి వెనక్కు వచ్చి చూస్తే బండిలో సామాను నిండా పేడ ముద్దలు వేసి వున్నాయి. శిష్యుడిని పిలిచి 'ఇదేమిట్రా భాస్కరం! బండిలో సామాను మీద పేడ వేశావు?' అని అడగ్గా భాస్కరం అమాయకంగా 'గురువుగారూ! మీరే కదా కింద పడిపోయినవి తీసి బండ్లో వేయమన్నారు. దారి పొడవునా బండికి కట్టినఎద్దు పేడ కింద పడిపోతున్నదండీ, అందుకే తీసి బండిలో వేశానండీ' అని బదులిచ్చాడు.

శిష్యుడి అమాయకత్వానికి జాలిపడాలో, సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను పాడైపోయినందుకు బాధపడాలో ఆనందాచారికి అర్థం కాలేదు. పాడైపోయిన సామాను అంతా కడిగి శుభ్రం చేసే ప్రయత్నంలో పడ్డాడు ఆనందాచారి.

కథలోని నీతి: పెద్దలు చెప్పిన విషయంలో అర్థానిన చక్కగా గ్రహించి పనిచేయాలే తప్ప తెలివి తక్కువ పనులు చేయరాదు.

## తేడాలు గుర్తించండి



## రంగులు వేయండి





ఇతరులు మనల్ని ఎలా గౌరవించాలని కోరుకుంటామో, ఇతరుల్ని మనం అలాగే గౌరవించాలి - షేక్స్పియర్

# భారత గూఢచార సంస్థల గురించి మీకు తెలుసా..?

దేశ భద్రతను కాంక్షిస్తూ, ముప్పును ముందే పసిగట్టి భద్రతా దళాలను సర్వసన్నద్ధం చేస్తూ నిఘా పెట్టే గూఢ చర్య సంస్థల్లో "ఇంటెలిజెన్స్ బ్యూరో" మరియు "రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్" అనేవి అత్యంత ముఖ్యమైనవి.. ముఖ్యంగా వీటి గురించి ఎంత చెప్పుకున్నా కూడా తక్కువనే చెప్పాలి.. ఎందుకంటే ఈ రెండు విభాగాలు కూడా దేశ భద్రత విషయంలో అత్యంత గౌరవనీయ, కీలకమైన సంస్థలు.. మరి ఇంతటి ప్రాధాన్యం ఉన్న వీటి గురించి పలు ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..!

ఐబి లేదా ఇంటెలిజెన్స్ బ్యూరో అనేది భారతదేశం యొక్క అత్యున్నత అంతర్గత నిఘా సంస్థ..ప్రపంచంలోనే అత్యంత పురాతన గూఢచర్య సంస్థగా ఇది ప్రసిద్ధిగాంచింది.. ఇంటెలిజెన్స్ బ్యూరోను 1887డిసెంబర్ 23న నాటి బ్రిటిష్ పాలకులు ఏర్పాటు చేశారు.. అఫ్ఘానిస్థాన్ లో రష్యా దళాల కదలికల గురించిన సమాచారం కోసం మొట్ట మొదట ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది.. బ్రిటీష్ ఇండియాను రష్యా ఆక్రమిస్తుందనే భయంతో అప్పటి బ్రిటిష్ పాలకులు ఈ నిర్ణయం తీసుకున్నారట..!

తరువాత ఇంటెలిజెన్స్ బ్యూరోను 1947లో సెంట్రల్ ఇంటెలిజెన్స్ బ్యూరోగా మార్చారు.. ప్రస్తుతం ఇది కేంద్ర హోంశాఖ పరిధిలో పనిచేస్తుంది.. ఈ సంస్థ రహస్యంగా తన కార్యకలాపాలు సాగిస్తూ భారతదేశంలో నిఘా సమాచారాన్ని సేకరిస్తుంది, అంతేకాకుండా గూఢచర్య నిరోధక మరియు తీవ్రవాద నిరోధక కార్యకలాపాలను కూడా నిర్వహిస్తుంది..!

ముఖ్యంగా ఈ ఐబీ అధికారులు ఏం చేస్తారన్నది ఎట్టి పరిస్థితుల్లో కూడా బయటకు తెలియనీయరు.. ఈ విషయంలో అత్యంత గోప్యతను పాటిస్తారు.. కనీసం ఏం చేస్తారు, ఎక్కడున్నారన్న విషయాలను వారి కుటుంబ సభ్యులకు కూడా తెలియనీయరు.. కొన్ని సమయాల్లో %×దీ%లో పనిచేసే వారికి కూడా వారి సభ్యులు ఎక్కడున్నారో తెలియదు..!

ఐబీ ఏజెంట్లు సమాజంలోకి సామాన్యులుగా చొచ్చుకుపోగలరు.. పరిచయాలు పెంచుకుని, తమకు సమాచారం అందించే వనరులను ఏర్పాటు చేసుకోవడంలో వీరు సిద్ధహస్తులు.. అనుమానితులపై



రహస్యంగా నిఘా వేసి ఉంచుతూ, ప్రమాదం ముంచుకురాకముందే ఆ విషయాన్ని పసిగట్టి పోలీసు మరియు ఇతర భద్రతా దళాలకు సమాచారాన్ని చేరవేస్తారు.. ముఖ్యంగా ఇంటెలిజెన్స్ బ్యూరోకు అవసరమైతే, ఎటువంటి వారెంట్ లేకుండానే టెలిఫోన్ లైన్‌లను ట్యాప్ చేసే ప్రత్యేక అధికారాన్ని కూడా కలిగి ఉంటారు..!

ప్రారంభంలో భారతదేశ అంతర్గత నిఘా మరియు విదేశీ గూఢచర్య బాధ్యతలను కూడా ఐబీనే నిర్వహించేది.. కానీ ప్రస్తుతం ఐబి కేవలం అంతర్గత నిఘా బాధ్యతలను మాత్రమే నిర్వహిస్తుంది.. ఎందుకంటే 1962లో చైనా-భారత్ యుద్ధం మరియు 1965లో ఇండియా-పాకిస్థాన్ యుద్ధాన్ని కనిపెట్టడంలో ఇంటెలిజెన్స్ బ్యూరో యొక్క నిఘా వైఫల్యాల ఫలితంగా., దీనిని రెండుగా వేరుచేస్తూ,విదేశాల్లో నిఘా కోసం ప్రత్యేకంగా "రా" (%=ూఔ%) లేదా రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ అనే పేరుతో ఒక ప్రత్యేక యూనిట్ ను ఏర్పాటు చేసి, విదేశీ నిఘా విభాగాన్ని దీనికి అప్పగించడం జరిగింది..!

"రా" అనేది ఒక ప్రత్యేకమైన హోదా ఉన్న సంస్థ.. కేంద్ర కేబినెట్ లో ఇది కూడా ఒక భాగం.. ఈ వింగ్ పార్లమెంటుకు సమాధానం చెప్పనవసరం లేదు.. కేవలం దేశ ప్రధాని, జాయింట్ ఇంటెలిజెన్స్ కమిటీకి మాత్రమే "రా" జవాబుదారీ గా ఉంటుంది.. సమాచార హక్కు చట్టం నుంచి కూడా దీనికి మినహాయింపు ఉంది కాబట్టి అతికొద్ది సమాచారం మాత్రమే అందుబాటులో ఉంటుంది..!

ముఖ్యంగా "రా" అధికారులను ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు పంపించి సుదీర్ఘకాలం పాటు కఠినమైన ఆత్మరక్షణ విద్యల్లో శిక్షణనిస్తారు.. ఇందులో బేసిక్ మరియు అడ్వాన్స్ అని రెండు రకాలుగా శిక్షణ ఉంటుందట.. బేసిక్ శిక్షణ సమయంలో గూఢచర్యం గురించి అవగాహన కల్పిస్తారు.. ఆర్థిక,వాణిజ్యపరమైన పరిశోధనలు, అంతరిక్ష విజ్ఞానం, సమాచార భద్రత, ఇంధన భద్రత, విదేశీ భాషలపై అవగాహన మరియు శాస్త్ర విజ్ఞాన పరిజ్ఞానంలో శిక్షణనిస్తారు..!

ఇక ఈ బేసిక్ శిక్షణ ముగిసిన తర్వాత క్షేత్రస్థాయి గూఢచర్య బాధ్యతల్లోకి దింపుతారు.. దాదాపు ఏడాది నుంచి రెండేళ్ల పాటు ఈ శిక్షణ కొనసాగుతుంది.. తీవ్రమైన చలి వాతావరణంలో, రహస్య ఆపరేషన్లలో వీరిని సుశిక్షితులుగా తీర్చిదిద్దుతారు.. రాత్రి సమయాల్లో పనిచేయటం, చొరబాట్లు మరియు ఇతర దేశాల భద్రతా బలగాలు పట్టుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ దొరికిపోతే విచారణ ఎదుర్కోవడం వంటి ఎన్నో రకాల నైపుణ్యాలను కూడా వీరికి నేర్పిస్తారు..!

ముఖ్యంగా మన దేశ భద్రతపై ప్రభావం చూపగల దేశాల్లో, రాజకీయ, సైనిక, ఆర్థిక, శాస్త్రపరమైన మార్పులను పరిశీలిస్తూ, భారత దేశ రక్షణ మరియు విదేశీ వ్యవహారాలను ప్రభావితం చేయగల వాటిపై నిఘా ఉ ంచడం, శత్రు దేశాల గూఢచర్య వర్గాలపై నిఘా పెట్టడం అనేవి ఈ "రా" అధికారుల విధుల్లో అత్యంత ముఖ్యమైనవి..!

అయితే ఈ గూడచార వ్యవస్థలను పాలకులు తమ స్వప్రయోజనాలకు, ప్రతిపక్ష నేతలపై నిఘా కోసం,ఎన్నికల్లో తమ విజయావకాశాలు తదితర పనుల కోసం వీరి సేవలను వాడుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఎప్పటి నుంచో ఉన్నాయి..!

ఏదేమైనా కూడా దేశ భద్రతలో భాగంగా ఐబి మరియు "రా" విభాగాలు మాత్రం బహుళజాతి సంస్థలు,ఇతర వార్తా సంస్థల్లో పనిచేస్తూ, ఇతర దేశపు నిఘా సంస్థలతో కూడా సత్సంబంధాలు ఏర్పరచుకుని తమ పని తాము కానిస్తూ సమాచారాన్ని సేకరించి వారి కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉంది..!

# ఆన్‌లైన్‌లో డ్రైవింగ్ లైసెన్స్ అప్లయ్ ప్రాసెస్ ఇదే!

కొత్తగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం అప్లయ్ చేయాలనుకుంటున్నవారికి గుడ్ న్యూస్. డ్రైవింగ్ లైసెన్స్, ట్రైనింగ్లకు సంబంధించిన నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఈ కొత్త రూల్స్ 2024 జూన్ 1 నుంచే అమలులోకి వచ్చాయి. ఆ కొత్త నిబంధనలు ఏంటో తెలుసుకుందాం..

**ఆర్టీఓ ఆఫీస్కు వెళ్లాల్సిన పనిలేదు :**

కొత్త రూల్స్ ప్రకారం.. ఇకపై మీరు డ్రైవింగ్ టెస్ట్ కోసం ఆర్టీఓ ఆఫీస్కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఆర్‌టీఓ ఆఫీసుకు బదులుగా, ప్రైవేట్ ట్రైనింగ్ సెంటర్ల వద్దనే డ్రైవింగ్ టెస్టుకు హాజరుకావచ్చు. వారు డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించి మీకు ఒక సర్టిఫికెట్ ఇస్తారు. దానితో మీరు ఆర్టీఓ ఆఫీస్ నుంచి డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చు. ఈ కొత్త నిబంధనల ముఖ్య ఉద్దేశం.. నేరుగా ఆర్‌టీఓ ఆఫీసులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. పూర్తిగా ఆన్లైన్లోనే డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయడం.

**డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆన్‌లైన్‌లో ఇలా దరఖాస్తు చేసుకోండి!**

మొదట మీరు **https://parivahan.gov.in/parivahan/** వెబ్‌సైట్ ఓపెన్ చేయాలి.

హోమ్‌పేజీలోని "డ్రైవింగ్ లైసెన్స్ దరఖాస్తు" ఆప్షన్పై క్లిక్ చేయాలి.

వెంటనే అప్లికేషన్ ఫామ్ ఓపెన్ అవుతుంది.

దరఖాస్తు ఫారమ్లో అడిగిన వివరాలు అన్నీ ఎంటర్ చేయాలి.

అవసరమైన అన్ని డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలి.



నిబంధనల ప్రకారం దరఖాస్తు ఫీజు చెల్లించాలి.

మీ ప్రాధాన్యతను బట్టి మీరు ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేసిన తర్వాత.. అవసరమైన పత్రాలతో ఆర్టీఓ ఆఫీస్కు వెళ్లాలి.

మీ డ్రైవింగ్ నైపుణ్యాన్ని రుజువు చేసే ఆధారాలను ఆర్టీఓకు చూపించాలి.

మీ డ్రైవింగ్ స్కిల్స్ పెర్ఫెక్ట్గా ఉన్నట్లయితే.. డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేస్తారు.

**డ్రైవింగ్ లైసెన్స్ ఫీజుల వివరాలు :**

లెర్నర్ లైసెన్స్ – రూ. 200

లెర్నర్ లైసెన్స్ రెన్యువల్ – రూ. 200

ఇంటర్నేషనల్ లైసెన్స్ – రూ. 1000

పర్మినెంట్ లైసెన్స్ – రూ. 200

పర్మినెంట్ లైసెన్స్ రెన్యూవల్ – రూ. 200

డ్రైవింగ్ స్కూల్ లైసెన్స్ జారీ, రెన్యువల్ – రూ. 10,000

డ్రైవింగ్ స్కూల్ డూప్లికేట్ లైసెన్స్ – రూ. 5000

## వెరైటీ వంటలు

## టేస్టీ టేస్టీ పునుగులు



**కావలసిన పదార్థాలు:** 1.అట్ల పిండి-ఒక కప్పు, 2.గోధుమపిండి- అర కప్పు, 3.నానబెట్టిన అటుకులు-రెండు స్పూన్లు, 4.బొంబాయి రవ్వ-రెండు స్పూన్లు, 5.ఉల్లి తరుగు-ఒక కప్పు, 6.క్యారెట్ తురుము-అరకప్పు, 7.అల్లం పచ్చిమిర్చి పేస్టు-రెండున్నర స్పూన్లు, 8.ర్వేపాకు కొత్తిమీర తరుగు-రెండు స్పూన్లు, 9.నువ్వులు-ఒక స్పూను, 10.ఉప్పు-తగినంత, 11.పసుపు (మంచి కలర్ కోసం)-పావు స్పూను, 12.నూనె-తగినంత, 13.నీళ్లు-అర గ్లాసు, 14.నువ్వులు-ఒక స్పూను.

**తయారు చేయు విధానం:**- ముందుగా వెడల్పు బౌల్ తీసుకొని దానిలో అట్ల పిండి, గోధుమపిండి, అటుకులు, బొంబాయి రవ్వ వేసి బాగా కలపాలి. ఇప్పుడు దీనిలోనే ఉల్లి, క్యారెట్ తరుగులు, అల్లం- పచ్చిమిర్చి పేస్టు, కరివేపాకు- కొత్తిమీర తరుగు, నువ్వులు, జీలకర్ర, ఉప్పు, పసుపు వేసి బాగా కలపాలి. పిండి మరీ గట్టిగా ఉంటే కొద్దిగా నీళ్లు పోసి బాగా కలిపి ఒక అరగంట నాన్ననివ్వాలి. ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి తగినంత నూనె పోసి కాగాక ముందుగా రెడీ చేసి పెట్టుకున్న పిండిని మనకి కావాల్సిన సైజులో పునుగుల్లాగా వేసుకోవాలి. స్టవ్ ని మీడియం సైజు మంటలో పెట్టాలి. ఈ పునుగులు రెండు వైపులా గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేలా కాలాక తీసి ముందుగా పేపర్ నాప్కిన్ పరిచిన ప్లేట్లో పెట్టుకోవాలి. ఇలా పిండి మొత్తాన్ని వేసుకోవాలి. ఆ తర్వాత సర్వింగ్ ప్లేట్లో పెట్టుకుని కారప్పొడితో సర్వ్ చేసుకోవాలి. ఈ టేస్టీ టేస్టీ పునుగులు మంచి కలర్ ఫుల్ గా ఉండి ఆ రుచి అదరహో.

## వెరైటీ లడ్డు



కావలసి నపదార్థాలు:-1.రాగిపిండి -అర కప్పు, 2.జొన్న పిండి-పావుకప్పు, 3.సజ్జ పిండి-పావు కప్పు, 4.నువ్వులుంఅవిసె గింజల పొడి- పావు కప్పు, 5.జీడిపప్పు పొడి- పావు కప్పు, 6.ఏలకుల పొడి-అర స్పూను, 7.పటిక బెల్లం పొడి- అరకప్పు, 8.పంచదార పొడి- అరకప్పు, 9.వేగించిన వేరుశనగపప్పు బద్దలు-పావు కప్పు, 10.వేగించిన ఎండుద్రాక్ష- పావు కప్పు, 11.నెయ్యి-రెండు స్పూన్లు, 12.కాచిన గోరువెచ్చని పాలు-పావు కప్పు, 13.వేగించిన కొబ్బరి తురుము- అర కప్పు.

తయారు చేయు విధానం:- ముందుగా రాగులు, జొన్నలు, సజ్జలు, నువ్వులు, అవిసె గింజలు, జీడీంబాదంపప్పు ముక్కల్ని విడివిడిగా వేగించి మిక్సీ పట్టుకోవాలి. ఇప్పుడు వెడల్పు బౌల్ తీసుకొని దానిలో రాగి, జొన్న, సజ్జ పిండ్లు, నువ్వులుంఅవిసె గింజల పొడి, జీడింబాదం పప్పుల పొడి, ఏలకుల పొడి, ద్రాక్ష, నెయ్యి, వేరుశెనగ బద్దలు, వేగించిన కొబ్బరి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమం బాల్స్ చుట్టడానికి రాకపోతే కొంచెంగా పాలు పోసి బాగా కలిపి మనకి కావలసిన సైజులో బాల్స్ లాగా చేసుకుని ప్లేట్లో పెట్టుకోవాలి. ఇవి గట్టి పడ్డాక గాలి చొరబడని డబ్బాలో పెట్టుకొని మనకి కావలసినప్పుడు సర్వ్ చేసుకోవాలి. ఈ వెరైటీ లడ్డూలు రుచి చాలా అద్భుతంగా ఉండి ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

## మామిడికాయ తురుము ఆవకాయ



కావలసిన పదార్థాలు:- 1.మామిడికాయ తురుము-రెండు కేజీల క్వాంటిటీ, 2.ఉప్పు-పావు కేజీ, 3.కారం-పావు కేజీ, 4.ఆవపిండి-వంద గ్రాములు 5.మెంతులు-ఒక స్పూను, 6.నువ్వుల పొడి-50 గ్రాములు, 7.తాలింపు గింజలు-మినప్పప్పు- రెండు స్పూన్లు, శనగపప్పు-రెండు స్పూన్లు, జీరా-రెండు స్పూన్లు, ఆవాలు-ఒక స్పూను, 8.ఎండుమిర్చి-నాలుగు, 9.ఇంగువ-అర స్పూను, 10.నూనె 250 గ్రాములు, 11.పసుపు-ఒక స్పూను, 12.శనగలు-కొంచెంగా.

తయారు చేయు విధానం:- మామిడికాయ తురుమును బేసిన్ లోకి తీసుకోవాలి. దీనిలో ఉప్పు, కారం, శనగలు, ఆవపిండి, నువ్వుల పొడి, పసుపు వేసి బాగా కలపాలి. ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి తగినంత నూనె వేసి తాలింపు గింజలు, ఎండుమిర్చి వేసి బాగా తిప్పాలి. ఇవి దోరగా వేగాక తగినంత ఇంగువ వేసి దించి పక్కన పెట్టుకోవాలి. కొద్దిగా వేడి తగ్గాక తాలింపు గింజల్ని మామిడికాయ తురుము మిశ్రమంలో వెయ్యాలి. ఇంకా మెంతులు, పసుపు వేసి బాగా కలపాలి. మూత పెట్టి రెండు రోజులు కదలకుండా ఉంచాలి. మూడవ రోజు తిరగ కలిపి దీనిని గాజు సీసాలో కానీ, జాడీలో కానీ నిల్వ చేసుకోవాలి. ఈ మామిడికాయ తురుము ఆవకాయ పచ్చడిని వేడి వేడి అన్నంలో నెయ్యి జోడించి కలుపుకుని తిన్న లేదా టిఫిన్స్ లోకి పెరుగుతో కలిపి నంచుకుని తిన్నా కూడా ఆ రుచి అద్భుతం, అమోఘం.

## చుక్కకూర నిల్వ పచ్చడి

కావలసిన పదార్థాలు:- 1.చుక్కకూర-అర కేజీ క్వాంటిటీ, 2.ఉప్పు-వంద గ్రాములు, 3.కారం- వంద గ్రాములు, 4.ఆవాలు, మెంతులు, నువ్వులు మిక్స్ చేసిన పొడి-పావు కప్పు, 5.తాలింపు గింజలు-మినపప్పు-ఒక స్పూను, జీరా-ఒకటిన్నర స్పూను, ఆవాలు- ఒక స్పూను, శనగపప్పు రెండు స్పూన్లు, 6.ఎండుమిర్చి-ఐదు, 7.ఇంగువ-అర స్పూను, 8.నూనె- 150 గ్రాములు 9.పసుపు- ఒకటిన్నర స్పూన్లు, 10.బెల్లం తురుము-అర స్పూను.

తయారు చేయు విధానం:- చుక్కకూర ని కాడలతో సహా శుభ్రంగా కడిగి బాగా ఆరిన తర్వాత సన్నగా కట్ చేసి పెట్టుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద బాండీ పెట్టి చుక్క కూర వేసి కొద్దిగా నూనె వేసి పచ్చిదనం పోయే వరకు వేగించి తీసి ఒక బేసిల్ లోకి తీసుకోవాలి. చుక్కకూర ఒక్కసారిగా బాండీలో పట్టకపోతే రెండు, మూడు సార్లుగా వేగించుకోవాలి. మరల స్టవ్ మీద బాండీ పెట్టి తగినంత నూనె వేసి తాలింపు గింజలు వేసి దోరగా వేగించాలి. ఇవి వేగాక దీనిలో ఇంగువ పసుపు వేసి కలిపి దించి పక్కన పెట్టుకోవాలి. వేగించిన చుక్కకూరని మిక్సీ జార్ లో వేసి మిక్సీ పట్టాలి. ఇలా రెండు, మూడు సార్లుగా మిక్సీ పట్టాలి. చివరి వాయలో చుక్కకూర, ఉప్పు, కారంతో పాటు, మెంతులుంఆవాలుం నువ్వులు మిక్స్ చేసిన పొడి కూడా వేసి మెత్తగా మిక్సీ పట్టాలి. ఈ మిశ్రమం మొత్తాన్ని వెడల్పు బౌల్లోకి తీసుకోవాలి. ఇప్పుడు చుక్కకూర మిశ్రమంలో ముందుగా రెడీ చేసి పెట్టుకున్న తాలింపు వేసి బాగా కలిపి కదలకుండా పక్కన పెట్టుకోవాలి. మూడవ రోజు తిరగ కలిపి జాడీలో నిల్వ చేసుకోవాలి. ఈ చుక్కకూర నిల్వ పచ్చడి వేడి వేడి అన్నంలో నెయ్యి జోడించి తీసుకుంటే ఆ రుచి అదరహో.





పింగళి భాగ్యలక్ష్మి , కుకరి ఎక్స్పర్ట్,
గుంటూరు - 9704725609

2.6.2024 సూర్య ఆదివారం



# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి బాసటగా నిలిచిన

# తెలంగాణ కళారూపాలు

**తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జానపద కళా సాహిత్యం ఆట పాటలు స్వరాష్ట్ర ఆకాంక్షల మేరకు నిలువుటద్దంగా మారి తెలంగాణలో ప్రతి వారి మదిలో నిలిచి ఉద్యమకారులను చైతన్య పరచి ఉద్యమం బాటలో తెలంగాణ పాటల సాహిత్యం చిరస్థాయిగా నిలిచిపోయింది , పాట బ్రతుకు బాటలో జీవన విధానాన్ని విశ్లేషిస్తుంది కవికలం సామాజిక స్పృహను వెలుగెత్తి చూపుతుంది ఒక గళం కొన్ని కోట్ల మంది మదిలో పాడుతూ ఆడుతూనే ఉంటుంది ప్రతి వారి ఆలోచనలను సమస్య సాధన వైపు మరలిస్తుంది సామాజిక బాధ్యతను గుర్తుచేస్తుంది ఇదే క్రమంలో ఉద్యమాల స్ఫూర్తిగా ఉవ్వెత్తున భాసటగా నిలుస్తుంది నిరక్షరాస్యులను సైతం పోరాటపటమలో పాల్గొనేటట్లు చేస్తుంది అందుకే పాట తెలంగాణ ఉద్యమాల భాటకు స్ఫూర్తి దాయకం అయినది**



**ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ సాహిత్యం...**

తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు కళా సాహిత్యం ఆటపాటలు ఉద్యమంలో ప్రతీకలుగా నిలిచాయి ఉద్యమంలో ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలిచాయి తెలంగాణ జానపద కళా సాహిత్యం ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయి తెలంగాణ కళారూపాలు నిరక్షరాశుల్లో కూడా ఉద్యమ పటిమను పెంపొందించాయి తెలంగాణ ఉద్యమ ఆటపాటలు గర్జనలా కొనసాగాయి వర్గ విభేదాలు లేకుండా తెలంగాణ అస్థిత్వం చాటుకునేందుకు తెలంగాణ యాస భాషతో సాహితీ కళారూపాలు తెలంగాణ ప్రాంత ప్రజలందరినీ ఒక తాటి పైకి తెచ్చాయి అనడంలో సంశయం లేదు..

**ఉద్యమానికి ఉర్రూతలూగించిన ధూమ్ దాం...**

తెలంగాణ ఉద్యమంలో లో భాగంగా ధూమ్ దాం కార్యక్రమాలతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తిన ఎగిసింది ప్రజా గాయకులు కవులు రచయితలు తెలంగాణ భాష యాస సాహిత్యం పండుగ సాంప్రదాయాలతో ఉద్యమహెూరు ప్రపంచ స్థాయిలో తారాస్థాయికి చేరుకుంది

**(మిగతా 8వ పేజీలో)**





( 7వ పేజీ తరువాయి)

ఐక్యమై అన్ని రంగాల్లోని కళాబృందాలు ఒకే వేదికగా తమ కళారూపాల్లో తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష అవసరాన్ని తెలియ చేస్తూ మామూలు జనాలను సైతం ఉద్యమంలో పాత్రధారులుగా చేయడంలో సఫలీకృతులైనారు సామాన్యుని సైతం ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్పించుకునే విధంగా చేయడంలో తెలంగాణ కళాకారుల ఆటపాటలు
ఉద్యమానికి ఊపిరినందించాయి
తెలంగాణ జానపద కళారూపాలైన చిందుయక్షగానం చిరుతలు కోలాటం గొల్ల సుద్దులు బతుకమ్మ పాటలు తదితర స్థానిక సాంప్రదాయ ఆటపాటలతో స్థానిక తెలంగాణ ఉద్యమ స్పూర్తిని అందరిలో అణువనువున నింపాయి పై స్థాయి నుండి సాదారణ కింది స్థాయి వర్గాల వారు కూడా కళారూపాలను పూర్తిస్థాయిలో ఆదరించారు ఈ కాలంలో సినిమా పాటలు కంటే ఉద్యమ పాటలు ఎంతో ప్రాచుర్యం పొందాయి.

ప్రజా గాయకులు పాడిన పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా ఊరు తెలంగాణమా పాట లాంటివి ప్రజలను ఉ ద్రుాతలుగించాయి తెలంగాణ సంస్కృతి సాహిత్యం ప్రతి ఒక్కరి గుండెల్లో చప్పుడు అయింది పాటకు చిందులేస్తూ ప్రజలు ఉద్యమ స్థాయిని చాటిచెప్పారు ఎలమంద పాట సైతం ఉద్యమ పంథా చిన్నపిల్లల్లో సైతం నింపేలా చేసింది మహిళా కళాకారుల పాడిన పాటలు సైతం తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని కనురెప్ప వాల్చకుండా వినేలా చేశాయి తెలంగాణ మహిళలులను కూడ ఉద్యమంలో ముందుండేలా చేశాయి ఒకరేమిటి తెలంగాణ ప్రాంతానికి చెందిన అనేక మంది కళాకారులు సాహితీవేత్తలు కథకులు మలిదశ తెలంగాణ ఉద్యమానికి విశేష కృషి చేయడం ద్వారా పూర్తిగా రాజకీయ విశ్లేషకులు



సామాజికవేత్తలను ప్రభుత్వ అధినేతలను తెలంగాణ ఆస్తిత్వం గురించి ఆలోచనలో పడేశాయి తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను పునరుద్ధరించాయి

**హెూరెత్తిన తెలంగాణ ఉద్యమం... చిరకాల స్వప్నం ఆవిష్కృతం...**

అహింసా దోరిణిలో సాగిన తెలంగాణ మలి దశ ఉద్యమం అత్యున్నత స్థాయిలో వెలుగొందడానికి తెలంగాణ జానపద కళారూపాలు యావత్ తెలంగాణ ప్రజానీకంలో స్వరాష్ట్ర ఆకాంక్షను బలోపేతం చేశాయి క్రమంలో తెలంగాణ యాస భాషకు పునర్జీవన కాలంగా చెప్పవచ్చు యాస భాషలతో తెలంగాణ కళాసాహిత్యం సంస్కృతి సాంప్రదాయాలు యావత్ ప్రపంచాన్ని ఆకర్షింప చేసింది అనేక దేశాల్లోని తెలంగాణ ప్రజల్లో ఉద్యమ ప్రభావాన్ని చూపించడంలో తెలంగాణ కళా సాహిత్యం పోషించింది తెలంగాణ ఉద్యమం చివరి వరకు వివిధ రకాలైన కళారూపాలు అనేక ధూంధాం కార్యక్రమాల్లో ఆంధ్ర వలస పాలకుల వల్ల తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాలను పూస గుసగుచ్చినట్లు వివరించేవారు తొలి దశ తెలంగాణ ఉద్యమంలో విశ్వవిద్యాలయాలకు వేదికలైన మలిదశ ఉద్యమం తెలంగాణ కళారూపాలతో విద్యాలయాలతో పాటు కుల మత వర్గా విభేదాలు లేకుండా తెలంగాణ ఉద్యమానికి తిరుగులేని మద్దతు అందరిలో తీసుకురాగలిగింది బహుభాషా సంస్కృతి సాంప్రదాయాలకు ఆలవాలమైన తెలంగాణ ప్రాంతంలో రాజకీయాలకతీతంగా ఉ ద్యమం సంపూర్ణ మద్దతును సాధించింది కళారూపాలు అన్ని వర్గాల వారిని కలుపుకుపోతూ ఒకే బాటగా ఒకే మాటగా కొనసాగేలా చేసింది ఆంధ్ర వలస పాలకులు తెలంగాణపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన వైఖరిని తెలియజేస్తూ స్వరాష్ట్ర సాధన కొరకు సహజ వనరుల సంరక్షణ భాష సంస్కృతి సాంప్రదా యాలను తెలంగాణ ఆస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఆయా రూపాలతో తమదైన పాత్రను తెలంగాణ ప్రజలు సమ్మిళితం చేసి ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించడంతో హెూరెత్తిన మలిదశ ఉద్యమం భౌగోళికంగా రాజకీయంగా ప్రజాస్వామ్య వ్యవస్థతో కూడిన విలువలతో భారత దేశంలో ఇరవై తొమ్మిదో రాష్ట్రంగా రెండు జూన్ రెండు వేల పద్నాలుగో సంవత్సరంలో తెలంగాణ ప్రజలు కలలు కన్నా తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష చిరకాల స్వప్నంగా ఆవిస్కృతమైనది....

**దాడిశెట్టి శ్యామ్ కుమార్**
**9492097974.**





# హైదరాబాద్‌లో 50వేలమంది సభ్యులతో సైక్లింగ్ మహోద్యమం

సైకిల్ సవారీకి హైదరాబాదీలు జై కొడుతున్నారు. ఆరోగ్య పరిరక్షణకు ఉపయోగపడుతున్న సైక్లింగ్ హైదరాబాద్ లో మహోద్యమంలా సాగుతోంది.ప్రపంచ సైకిల్ దినోత్సవాన స్పెషల్ స్టోరీ.

సైకిల్...ఒకప్పుడు పేదల రవాణాకు ఉపయోగపడే వాహనం...నేడది కార్లలో షికారు చేసే బడా బాబులకు కూడా సైకిల్ సవారీ నిత్యకృత్యంగా మారింది. హైదరాబాద్ నగరంలో పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యం కోసం కార్లను వదిలి సైకిళ్లపై సవారీకి క్రేజ్ పెరిగింది. సైకిల్ సవారీని ప్రోత్సహించేందుకు ఏర్పాటైన హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ స్వచ్ఛంద సంస్థలో 50వేల మంది సభ్యులున్నారంటే సైక్లింగ్ పట్ల హైదరాబాదీలు మక్కువ చూపిస్తున్నారని విదితమవుతోంది.

జూన్ 2వతేదీ...ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డులో కేఎంవీ ప్రాజెక్టు ఆఫీసు నుంచి ఉదయం 6 గంటల నుంచి సైక్లింగ్ ప్రత్యేక ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంటులో సైక్లింగ్ పట్ల తమకున్న ప్రేమను ప్రదర్శించడానికి ఈవెంటులో డ్రాయింగ్, పెయింటింగ్, స్కెచ్, గ్రాఫిక్ డిజైన్ పోస్టర్లు, ఛాయాచిత్రాల ప్రదర్శనను హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ సభ్యులు చేపట్టారు.

ఆరోగ్య పరిరక్షణ కోసం సైక్లింగ్ చేద్దాం రండి
ప్రపంచ సైకిల్ దినోత్సవం 2024 కేవలం ఒక వేడుక మాత్రమే కాదు. భవిష్యత్ తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన స్థిరమైన పట్టణ వాతావరణాన్ని సృష్టించడమే మా లక్ష్యం అంటారు హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ మేయర్ సంతాన సెల్వన్. హైదరాబాద్‌లో యాక్టివ్ మొబిలిటీని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అన్ని వయసుల సైక్లింగ్ ఔత్సాహికులు ఈవెంట్‌లో చేరాలని ఆయన కోరారు. ఆరోగ్య పరిరక్షణ కోసం సైక్లింగ్ చేద్దాం రండి అంటూ సెల్వన్ పిలుపునిచ్చారు.

కరోనా సమయంలో హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ ఆవిర్భావం
కరోనా మహమ్మారి సమయంలో ఆరోగ్య పరిరక్షణ పరమావధిగా హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ ఆవిర్భవించింది. గచ్చిబౌలిలో సైక్లింగ్ ఉద్యమం ముందు కొంతమంది సభ్యులతో ప్రారంభమైంది. అలా ఔత్సాహిక సభ్యులు చేరుతూ హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ లో 50వేల మంది సభ్యులకు పెరిగారు. కొవిడ్ సమయంలో 300మంది సైక్లింగ్ వాలంటీర్లు రోగులకు ఆహారం, మందులు అందించారు.

కిలోమీటరు దూరం అయితే నడకే బెస్ట్
హైదరాబాద్ సైక్లింగ్ విప్లవ సంస్థ కేవలం సైక్లింగ్ పైనే కాకుండా పాదచారుల కమ్యూనిటీకి, ప్రజా రవాణాకు మద్దతు ఇస్తుంది. ఏదైనా పనిమీద ఒక కిలోమీటరు దూరం వెళ్లాలంటే నడచి వెళ్లాలని, 5 కిలోమీటర్ల దూరం వెళ్లాలంటే సైకిలుపై వెళ్లాలని సైక్లింగ్ ఔత్సాహికులు ప్రచారం చేస్తున్నారు. 6 కిలోమీటర్ల దూరం వెళ్లాలంటే ప్రజా రవాణ అయిన మెట్రో, బస్సులను వినియోగించుకోవాలని కోరుతున్నారు. దీనిపై హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ సభ్యులు హైదరాబాదీల్లో చైతన్యం తీసుకువస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ , హైదరాబాద్ మెట్రోతో కలిసి మొబిలిటీ ప్రచారం చేస్తున్నారు.

ఎన్నెన్నో సైక్లింగ్ ఈవెంట్లు
హైదరాబాద్ నగరంలో యాక్టివ్ మొబిలిటీని ప్రోత్సహించడానికి సైక్లింగ్ విప్లవం పలు పెద్ద ఈవెంట్లను నిర్వహించింది. హైదరాబాద్ సైక్లింగ్ విప్లవ సంస్థ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్సులో 5వేల మంది సభ్యులు సైక్లింగ్, రన్నింగ్, వాకింగ్ చేస్తూ వచ్చి ఈవెంటులో పాల్గొని సైక్లింగ్ ఉద్యమానికి చేయూత ఇచ్చారు. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై సైక్లింగ్ ఈవెంట్ నిర్వహించారు. కరీంనగర్



నుంచి రామగుండం మీదుగా కవ్వాల టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ వరకు 40 గంటల సైక్లింగ్ రైడ్ నిర్వహించామని ఔత్సాహిక సైక్లిస్టు రవి చెప్పారు. ట్యాంక్ బండ్ నుంచి చార్మినార్ దాకా సైక్లింగ్ టూర్ నిర్వహించారు. నిజాంపేటలో ఎస్ఎల్‌జి హాస్పిటల్స్ 5కె రన్నింగ్,సైక్లింగ్ ఈవెంట్ నిర్వహించింది.

మహిళా సైక్లిస్టులు కూడా...
హైదరాబాద్ నగరంలో మహిళా సైక్లిస్టులు కూడా ముందుకు వచ్చారు. ఆరోగ్యంతో పాటు కమ్యూనిటీ సోషల్ లైఫ్ అందించే సైక్లింగ్ ఉద్యమంలో తాను భాగస్వామురాలినయ్యానని హెచ్ఆర్ విభాగంలో పనిచేస్తున్న రాధ 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. "నేను మొదట మా పిల్లలను పాలపిట్ట సైక్లింగ్ సెంటరుకు తీసుకువెళ్లే దానిని, సైక్లింగ్ వల్ల కలిగే లాభాలు తెలుసుకొని నేనూ సైక్లింగ్ ఉద్యమంలో సభ్యురాలిగా చేరాను' అని రాధ వివరించారు. ప్రతీ వీకెండులో తాను సైక్లింగ్ చేస్తూ ఉత్సాహం పొందుతున్నానన్నారు.

డెడికేటెడ్ కాంప్రహెన్సివ్ సైక్లింగ్ నెట్ వర్క్ కావాలి
హైదరాబాద్ నగరంలో సైక్లింగ్ ఉద్యమం జోరుగా సాగుతున్నందున డెడికేటెడ్ కాంప్రహెన్సివ్ సైక్లింగ్ నెట్ వర్క్ కావాలని సైక్లింగ్ ఈవెంట్ నిర్వాహకుడు రవి సాంబ 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. నగరంలో వాక్ వే లాగా సైక్లిస్టుల కోసం ప్రత్యేకంగా సైక్లింగ్ వే కావాలని ఆయన కోరారు. ఉద్యోగులు ఇళ్ల నుంచి మెట్రో రైల్వే స్టేషన్లకు సైకిళ్లపై వచ్చి అక్కడ వాటిని పార్కింగ్ చేసి, రైలెక్కి దిగి...మళ్లీ కార్యాలయానికి వెళ్లేందుకు సైకిళ్లను అందుబాటులో ఉంచాలని రవి సూచించారు.

ఈ రోడ్డు మాది కూడా...
సైక్లింగ్ హైదరాబాద్ నగరంలో మహోద్యమంలా సాగుతోంది. సైక్లిస్టుల కోసం ప్రత్యేకంగా ఔటర్ రింగ్ రోడ్డు నానక్ రాంగూడ నుంచి అప్పా జంక్షన్ మీదుగా కొల్లూరు దాకా సోలార్ సైక్లింగ్ ట్రాక్ నిర్మించారు. ఈ సోలార్ ట్రాక్ వల్ల వీధి దీపాలకు కావాల్సిన విద్యుత్ లభిసుందని సాఫ్ట్ వేర్ ఇంజినీరు అయిన సైక్లిస్ట్ కృష్ణ చైతన్య 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు. హైదరాబాద్ నగరంలోని కేబీఆర్ పార్కు నలువైపులా సైక్లింగ్ ట్రాక్ ఏర్పాటు చేశారు. ఈ రోడ్డు కూడా మాదేనంటూ సైక్లిస్టులకు కూడా దారి ఇవ్వండని కృష్ణ చైతన్య కోరారు. తాను వెన్నునొప్పితో బాధపడుతుండేవాడినని, సైక్లింగ్ చేయడం వల్ల ఆ నొప్పి దూరమై తాను ఫిట్ నెస్ తో ఉన్నానని కృష్ణ చైతన్య వివరించారు.

సైక్లింగ్ పై హైదరాబాదీల్లో చైతన్యం
హైదరాబాద్ సైక్లింగ్ రెవెల్యూషన్ సంస్థ సైక్లింగ్ పై హైదరాబాదీల్లో చైతన్యం తీసుకువచ్చింది. "మేం నగర పౌరులను వారి కార్లను విక్రయించమని అడగడం లేదు. పర్యావరణ పరిరక్షణ, వారి ఆరోగ్యం కోసం ప్రజా రవాణాను ప్రోత్సహించాలని మేం కోరుతున్నాం"అని హైదరాబాద్ సైకిల్ మేయర్ సంతాన సెల్వన్ 'ఫెడరల్ తెలంగాణ'కు చెప్పారు.నగరంలోని శామీర్‌పేట్, మేడ్చల్, ఈసీఐఎల్, ఎల్‌బి నగర్, దిల్‌సుఖ్‌నగర్, చార్మినార్, ఆరామ్‌ఘర్, బీహెచ్ఇఎల్, గచ్చిబౌలి, గండి మైసమ్మ ప్రాంతాల ప్రజలను సైక్లింగ్ ఈవెంట్లలో భాగస్వాములను చేశారు.

సైక్లింగ్ రైడ్ లకు హైదరాబాదీల స్వాగతం
నడక, సైక్లింగ్ వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతోంది. గుండె జబ్బులు, స్ట్రోక్, కొన్ని కేన్సర్లు, మధుమేహం మరణాల ప్రమాదాన్ని తగ్గించడానికి నడక, సైక్లింగ్ ఉపయోగపడుతోందని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. తక్కువ ధరతో శుభ్రమైన, పర్యావరణానికి సరిపోయే స్థిరమైన రవాణా సాధనం సైకిల్. ఈ సైకిల్ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతోంది. సమాజంలో సైక్లింగ్ సంస్కృతిని అభివృద్ధి చేయడానికి సైకిల్ రైడ్‌లను నిర్వహించే కార్యక్రమాలను హైదరాబాదీలు స్వాగతిస్తున్నారు.

యంగ్ హీరో కార్తికేయ గుమ్మకొండ 'బెదురులంక 2012'తో విజయం అందుకున్నారు. దాని తర్వాత ఆయన నటించిన సినిమా 'భజే వాయు వేగం'. యూవీ కాన్సెప్ట్స్ ప్రొడ్యూస్ చేసిన సినిమా కావడంతో అంచనాలు ఏర్పడ్డాయి. ఐశ్వర్య మీనన్ హీరోయిన్. రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి, రవిశంకర్, శరత్ లోహితస్వ కీలకమైన క్యారెక్టర్లు చేశారు. ప్రశాంత్ రెడ్డి చంద్రపు దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎలా ఉంది? అనేది రివ్యూలో చదవండి.



కథ : వెంకట్ (కార్తికేయ గుమ్మకొండ) తల్లిదండ్రులు అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకుంటారు. అప్పుడు అతని బాధ్యతలు తండ్రి స్నేహితుడు (తనికెళ్ల భరణి) తీసుకుంటారు. కన్న కొడుకు రాజు (రాహుల్ టైసన్)తో సమానంగా పెంచుతారు. వెంకట్‌ను క్రికెటర్ చేయాలని, రాజును మంచి ఉద్యోగంలో చూడాలని... వాళ్ల కోసం పొలంలో కొంత అమ్మి మరీ హైదరాబాద్ పంపిస్తాడు. తండ్రితో తాము మంచి స్థాయిలో ఉన్నామని చెబుతూ వెంకట్ క్రికెట్ బెట్టింగ్ ఎందుకు చేస్తున్నాడు? ఫైవ్ స్టార్ హెూటల్ వాలెట్ పార్కింగ్ డ్రైవర్‌గా రాజు ఎందుకు పని చేస్తున్నాడు? డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నారని వెంకట్, రాజు పేర్లు మీడియాలో ఎందుకు వచ్చారు? వాళ్లిద్దరూ మేయర్ జార్జ్ (శరత్ లోహితస్వ) తమ్ముడు డేవిడ్ (రవిశంకర్) కారును ఎందుకు దొంగిలించారు? ఆ కారులో ఏముంది? నిజంగా వెంకట్, రాజు డ్రగ్స్ స్మగ్లింగ్ చేస్తున్నారా? అసలు నిజం ఏమిటి? చివరకు ఏం తేలింది? అనేది మిగతా సినిమా.

విశ్లేషణ : జయాపజయాలతో సంబంధం లేకుండా కొత్తదనం ఉన్న కథలు, వైవిధ్యమైన కథాంశాలు ఎంపిక చేసుకుంటూ సినిమాలు చేస్తున్నారు కార్తికేయ. ఆయన ఫ్లాప్ సినిమాల్లో కాన్సెప్ట్స్ కూడా డిఫరెంట్ అన్నట్టు ఉంటాయి. 'ఆర్ఎక్స్ 100' నుంచి 'బెదురు లంక 2012' వరకు ఆయన ప్రయాణం వైవిధ్యంగా సాగింది. కానీ, ఫస్ట్ టైమ్ ఆయన కమర్షియల్ కాన్సెప్ట్ తీసుకుని చేసిన సినిమా 'భజే వాయు వేగం'.

'భజే వాయు వేగం' పక్కా కమర్షియల్ ప్యాకేజ్ సినిమా. కథగా చూస్తే... కొత్త కాన్సెప్ట్ కాదు. స్నేహితుడి కుమారుడిని మరొకరు చేరదీసి సొంత కొడుకులా పెంచడం, వేరే ప్రాంతం నుంచి వచ్చిన ఇద్దరు అన్నదమ్ములు సిటీని గుప్పెట్లో పెట్టుకోవడం, ఓ సామాన్యుడు క్రికెట్ బెట్టింగ్ వంటివి బలి కావడం వంటివి ఆల్రెడీ చూసినవే. వీటిని కమర్షియల్ ప్యాకేజీ చేశారు దర్శకుడు ప్రశాంత్ రెడ్డి. కథ, కథలో క్యారెక్టర్లు, హీరో హీరోయిన్ల మధ్య లవ్ ట్రాక్ ఎస్టాబ్లిష్ చేయడానికి టైమ్ తీసుకున్నారు. మెల్లగా ఒక్కొక్క పాత్రను పరిచయం చేస్తూ... ఇంటర్వెల్ దగ్గర ఆసక్తి పెంచారు.

ఇంటర్వెల్ తర్వాత నుంచి 'భజే వాయు వేగం'లో వేగం పెరిగింది. నెక్స్ట్ ఏంటి? అని ప్రేక్షకుడు ఆలోచించేలా కథనం ముందుకు సాగింది. తనికెళ్ల భరణి, శరత్ లోహితస్వ, రవిశంకర్ వంటి స్టార్ కాస్ట్ ఉండటంతో డ్రామా పడింది. కపిల్ కుమార్ అందించిన నేపథ్య సంగీతం ఉత్కంఠ పెంచాయి. యాక్షన్ సీక్వెన్సులు అన్నీ బావున్నాయి. ముఖ్యంగా కార్ ఛేజ్ సీక్వెన్స్ బావుంది. సాధారణ కథను తీసుకుని ట్విస్టులు, టర్నులతో ప్రశాంత్ రెడ్డి డీసెంట్ ఫిల్మ్ తీశారు. ప్రొడక్షన్ వేల్యూస్ బావున్నాయి.

వెంకట్ పాత్రకు కార్తికేయ పర్ఫెక్ట్ ఛాయిస్. క్రికెటర్ అనగానే నమ్మే అథ్లెటిక్ బాడీ అతనికి ఉంది. అలాగే, ఆ పాత్రకు అవసరమైన ఎమోషన్లు చూపించాడు. బ్యాట్ పట్టుకుని యాక్షన్ సీన్ ఇరగదీశాడు. హీరోయిన్ ఐశ్వర్య మీనన్ పాత్ర కథలో పరిమితమే. పాటల్లో, కీలక మలుపుల్లో ఉంది తప్ప ఆమెకు పెద్దగా యాక్టింగ్ చేసే స్కోప్ లేదు. ఐశ్వర్య కంటే రాహుల్ టైసన్, కార్తికేయ మధ్య ఎక్కువ సీన్లు ఉన్నాయి. రాజు పాత్రలో రాహుల్ టైసన్ ను తప్ప మరొకరిని ఊహించుకోలేం. హీరోతో పాటు ట్రావెల్ అయ్యే క్యారెక్టర్లో బాగా చేశాడు. ఆయన నటన, ఆ డైలాగ్ డెలివరీ సన్నివేశాల్లో ఎమోషన్ ఆడియన్స్ ఫీలయ్యేలా చేశాయి. తనికెళ్ళ భరణి, రవిశంకర్, టెంపర్ వంశీ, ఛత్రపతి శేఖర్ తమ తమ పాత్రలకు న్యాయం చేశారు.

---

'బేబీ'తో ఆనంద్ దేవరకొండ భారీ విజయం అందుకున్నారు. వసూళ్లతో పాటు నటుడిగా ఆయనకు మంచి పేరు సైతం వచ్చింది. ఆ సినిమా తర్వాత నటించిన సినిమా 'గం గం గణేశా'. 'పెదకాపు' ఫేమ్ ప్రగతి శ్రీవాత్సవ, నయన్ సారిక హీరోయిన్లు. ఉదయ్ బొమ్మిశెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మించారు. మే 31న విడుదలైన ఈ సినిమా ఎలా ఉంది? అనేది చూద్దాం.



**కథ :** గణేష్ (ఆనంద్ దేవరకొండ), శంకర్ ('జబర్దస్త్' ఇమ్మాన్యుయేల్) అనాథలు. ఛోటా మోటా దొంగతనాలు చేసి చేయడం వాళ్ల వృత్తి. సూపర్ మార్కెట్‌లో ఉద్యోగం చేసే శృతి (నయన్ సారిక)ను గణేష్ ప్రేమిస్తాడు. తన బాస్ పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో గణేశుడికి హ్యాండ్ ఇస్తుంది. తాను లక్షలు సంపాదిస్తానని శపథం చేస్తాడు. అరుణ్ సుతారియా (ప్రిన్స్ యావర్) తన సొంత షాపులో ఏడు కోట్ల డైమండ్ దొంగతనం చేయమని సుపారీ ఇవ్వడంతో ఆ డైమండ్ కొట్టేస్తాడు.

నంద్యాలలో కిశోర్ రెడ్డి (రాజ్ అర్జున్)ది మరో కథ. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి రెడీ అవుతాడు. అయితే... అతడు డబ్బు 80 కోట్లను అధికార పక్షం సీజ్ చేయిస్తుంది. అతడికి డబ్బులు రాకుండా అన్ని దారులు మూసేస్తారు. ఆ టైంలో ముంబై నుంచి వంద కోట్లు వినాయకుడి విగ్రహంతో తీసుకొచ్చే పని రుద్ర (కృష్ణచైతన్య)కి అప్పగిస్తాడు. ఆ విగ్రహంలో డైమండ్ వేస్తాడు గణేష్.

వినాయక విగ్రహంలో వంద కోట్లు జాగ్రత్తగా కిశోర్ రెడ్డి దగ్గరకు వచ్చాయా? మధ్యలో రాజావారు (సత్యం రాజేష్) దగ్గరకు గణేష్, రుద్ర ఎందుకు వచ్చారు? ఆర్గాన్ డేవిడ్ (వెన్నెల కిశోర్) ఏం చేశాడు? నీలవేణి (ప్రగతి శ్రీవాత్సవ)తో గణేష్ ప్రేమకథ ఏమిటి? చివరకు డబ్బు ఎవరి చేతికి చేరింది? డైమండ్ ఎవరికి దక్కింది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి.

**విశ్లేషణ :** క్రైమ్ కామెడీ... డార్క్ క్రైమ్ కామెడీ... ఈ జానర్ సినిమాలు వెస్ట్రన్‌లో వచ్చినంత ఎక్కువ తెలుగులో రాలేదు. కానీ, క్రైమ్ కామెడీ సినిమాలు కరెక్టుగా తీస్తే ట్రెండ్ సెట్ హిట్ గ్యారంటీ అని 'స్వామి రారా' వంటి సినిమాలు ప్రూవ్ చేశాయి. మరి, 'గం గం గణేశా' ఎలా ఉంది? అనేది చూస్తే...'గం గం గణేశా' క్రైమ్ కామెడీ సినిమాయే. అయితే, క్రైమ్ కంటే కామెడీ మీద ఎక్కువ ఫోకస్ చేశాడు దర్శకుడు. కామెడీ మీద పెట్టిన దృష్టి క్యారెక్టర్స్ డిజైన్ మీద, సీన్స్ మీద పెట్టలేదు. దాంతో మూవీ రోలర్ కోస్టర్ రైడ్ అన్నట్టు ఉంటుంది. 'గం గం గణేశా'లో స్టార్టింగ్ ట్రబుల్ కనిపిస్తుంది. ఒక క్యారెక్టర్ తర్వాత మరొక క్యారెక్టర్ ఇంట్రడక్షన్, ఆనంద్ దేవరకొండ – నయన్ సారిక మధ్య ప్రేమకథ, మరోవైపు ప్రిన్స్ యావర్ బెట్టింగ్ కహాని... ఓ కథతో మరొక కథ కనెక్ట్ కావడనికి టైం పట్టింది. అయితే... ఒక్కసారి కథలోకి వెళ్లిన తర్వాత కామెడీ కనెక్ట్ కావడంతో నవ్వులతో టైమ్ గడిచిపోతుంది.

దర్శకుడు ఉదయ్ బొమ్మిశెట్టిలో కామెడీ టైమింగ్ ఉంది. ముఖ్యంగా వెన్నెల కిశోర్ సన్నివేశాల్లో కామెడీ చాలా బావుంది. ఆనంద్ దేవరకొండ – ఇమ్మాన్యుయేల్ సీన్స్ కూడా వర్కవుట్ అయ్యాయి. టాటూ గురించి ఆనంద్ చెప్పే సీన్లు నవ్విస్తాయి. ఆ కామెడీ ముందు మ్యూజిక్, కెమెరా వర్క్, మిగతావి ఏవీ అంతగా రిజిస్టర్ కావు.

'బేబీ'తో కంపేర్ చేస్తే ఆనంద్ దేవరకొండ డిఫరెంట్ క్యారెక్టర్ చేశారు. కామెడీ టైమింగ్ ఇంప్రూవ్ అయ్యింది. స్టైల్ పరంగా వేరియేషన్ చూపించారు. హీరోయిన్లు ప్రగతి శ్రీవాత్సవ, నయన్ సారిక పాత్రలకు కథలో పెద్దగా వెయిటేజ్ లేదు. ఉన్నంతలో పర్వాలేదు. 'వెన్నెల' కిశోర్, 'సత్యం' రాజేశ్, ఇమ్మాన్యుయేల్ నవ్వించారు. రాజ్ అర్జున్ నటన ఓకే. కానీ, ఆయనకు ఆ డబ్బింగ్ లౌడ్ అనిపించింది. రుద్ర పాత్రలో కృష్ణ చైతన్య బాగా చేశారు. మిగతా నటీనటులు ఓకే. ఆనంద్ దేవరకొండ నుంచి ఎక్స్‌పెక్ట్ చేయని సినిమా 'గం గం గణేశా'. ముఖ్యంగా 'వెన్నెల' కిశోర్ కామెడీ హిలేరియస్‌గా ఉంది. ఆనంద్ దేవరకొండ, ఇమ్మాన్యుయేల్ కామెడీ నవ్విస్తుంది. డిఫరెంట్ సెటప్, కాన్సెప్ట్ ఉన్నా గానీ కథ అంతగా ఎగ్జైట్ చేయలేదు. కానీ, నవ్వులు ఢోకా లేదు. ఈ వీకెండ్ థియేటర్లకు వెళ్లిన ప్రేక్షకులకు ఫన్ రైడ్ గ్యారంటీ.

---

ప్రభాస్ నటించిన మోస్ట్ అవైటెడ్ సైన్స్ ఫిక్షన్ సినిమా 'కల్కి 2898 ఏడీ'. జూన్ 27వ తేదీన విడుదల కానున్న ఈ సినిమాకు సంబంధించి ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఈ సినిమాకు సంబంధించిన యానిమేషన్ సిరీస్ 'బుజ్జి అండ్ భైరవ' అమెజాన్ ప్రైమ్‌లో రిలీజ్ అయింది. దీనికి సంబంధించిన రెండు ఎపిసోడ్లు విడుదల అయ్యాయి. ఒక్కో ఎపిసోడ్ నిడివి 14 నిమిషాలుగా ఉంది. మరో రెండు ఎపిసోడ్లు సినిమా రిలీజ్ అయ్యాక విడుదల చేస్తామని యూనిట్ ప్రకటించింది. మరి ఇప్పుడు రిలీజ్ అయిన రెండు ఎపిసోడ్లలో ఏం ఉంది?

**బుజ్జి ఎవరు?** అసలు బుజ్జి అంటే ఎవరు అనేది ఈ యానిమేటెడ్ ప్రిల్యూడ్‌లో చూపించారు. %దీఖ – జ్గీ% – 1 అనే కోడ్ నేమ్ ఉన్న ఒక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డివైస్‌నే బుజ్జి. ఈ డివైస్‌ను ఒక వెహికిల్‌కి అటాచ్ చేస్తారు. 99 మిషన్లు సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేసిన ఈ డివైస్ 100వ మిషన్‌లో ఉండగా... తనపై దాడి జరిగి వెహికిల్ నాశనం అయిపోయి గ్లింప్స్‌లో చూపించిన చిన్న డివైస్ మాత్రం మిగులుతుంది. 100 మిషన్లు పూర్తి చేసి కాంప్లెక్స్‌కి షిఫ్ట్ అయిపోవాలనేది దీని డ్రీమ్. 'కల్కి' సినిమా గ్లింప్స్‌లో ఒక పెద్ద ట్రయాంగిల్ చూపించారు కద. దాని పేరు కాంప్లెక్స్ అంట. ఈ చిన్న డివైస్‌ను ప్రభాస్ మొట్టమొదటిసారి చూసినప్పుడు దానిపై %దీఖ – జ్గీ% – 1 కోడ్ నేమ్ మొత్తాన్ని కలిపి 'బుజ్జి' అని చదువుతాడు. అలా దానికి బుజ్జి అనే పేరు ఫిక్స్ అవుతుంది.

**భైరవ ఎవరు?** బుజ్జిలాగానే భైరవకి కూడా కాంప్లెక్స్‌కి షిఫ్ట్ అయిపోవాలనేది డ్రీమ్. దానికి ఒక మిలియన్ యూనిట్స్ అవసరం అవుతాయి. యూనిట్స్ అనేది 2898 నాటి ఇండియన్ కరెన్సీ. డబ్బు సంపాదనే ధ్యేయంగా భైరవ జీవిస్తూ ఉంటాడు. తన బ్యాక్‌గ్రౌండ్ ఏంటి అనేది చూపించలేదు. భైరవ ఉండే ఇంటి ఓనర్‌గా బ్రహ్మానందం కనిపిస్తాడు. బ్రహ్మా నందం, ప్రభాస్‌ల మధ్య కామెడీ బాగా వర్కవుట్ అయింది. బ్రహ్మానందం సినిమాలో ఉంటారో లేదో చూడాలి.

**శంభల సిటీ రిఫరెన్స్...** మహా విష్ణువు పదో అవతారం కల్కి... శంభల నగరంలో పుడతాడనేది మన పురాణాల్లో రాసిన విషయమే. దీనికి సంబంధించిన రిఫరెన్స్ కూడా ఈ ప్రిల్యూడ్‌లో చూపించారు. కాంప్లెక్స్‌కు వెళ్తున్న వెహికిల్స్‌పై శంభల సిటీకి చెందిన రెబల్స్ దాడి చేసి అందులో ఆహారాన్ని కొల్లగొడతారు. శంభల సిటీలో పిల్లలకు కనీసం ఆహారం కూడా లేదని వీరి మాటల్లో వివరిస్తారు. ఈ రెబల్స్‌లో ఒకరు సినిమా గ్లింప్స్‌లో చూపించిన పశుపతిలా కనిపిస్తారు. దీన్ని బట్టి పశుపతి పాత్ర శంభల నగరానికి సంబంధించిన రెబల్ అనుకోవచ్చు.

**ఆ విగ్రహం కమల్ హాసన్‌దేనా?** ఈ సిరీస్‌లో ఒక చోట చాలా పెద్ద విగ్రహం ఒకటి నిర్మాణంలో ఉన్నట్లు చూపిస్తారు. ఆ విగ్రహం చుట్టూ ఒక చిన్న యాక్షన్ ఎపిసోడ్ కూడా ఉంటుంది. ఆ విగ్రహం పోలికలు చూడటానికి కాస్త కమల్ హాసన్ తరహాలో ఉంటాయి.

**వరల్డ్ బిల్డింగ్ ఎలా ఉంది?** తాము బిల్డ్ చేసిన 2898 నాటి వరల్డ్ ఎలా ఉంటుందో చూపించే ప్రయత్నం కూడా ఈ గ్లింప్స్‌లో చేశారు. 'ఆల్టర్డ్ కార్బన్', 'రెడీ ప్లేయర్ వన్', 'డ్యూన్' వంటి ఫ్యూచరిస్టిక్ సినిమాలు, సిరీస్‌ల్లో చూసినట్లే బాగా డబ్బులున్న వాళ్లు, పాలించే వాళ్లు అంతా ప్రత్యేకమైన ప్రాంతంలో, డబ్బు లేని వాళ్లు మరో ప్రాంతంలో ఉన్నట్లు చూపించారు. 2898 నాటికి కరెన్సీ రూపాయల్లో ఉండదు. అది యూనిట్స్‌లోకి మారిపోయి ఉంటుంది. అప్పటికి పూర్తిగా డిజిటల్ మనీనే. ప్రతి ఒక్కరి చేతికి ఒక డివైస్ ఉంటుంది. నీ దగ్గర ఎంత డబ్బులు ఉంటాయో ఆ డివైస్‌లో కనిపిస్తుంది. మన డివైస్‌ని వేరే వారి డివైస్ దగ్గరికి తీసుకెళ్లి ఆథెంటికేషన్ ఇస్తే మనీ ట్రాన్స్‌ఫర్ అవుతుంది. ఓవరాల్‌గా అరగంట యానిమేషన్ సిరీస్‌తో సినిమా మీద ఇంట్రస్ట్‌ని డబుల్ చేయడంలో టీమ్ సక్సెస్ అయ్యారు.

**కల్కి... భైరవ ఒక్కరు కాదా?**

మన పురాణాల ప్రకారం కల్కి శంభల నగరంలో పుడతారు. కానీ ఈ సినిమాలో ప్రభాస్ పోషించిన భైరవ పాత్ర కాశీ నగరంలో ఉంటుంది. భైరవ పాత్ర బ్యాక్‌గ్రౌండ్ గురించి కూడా పెద్దగా ఇన్ఫర్మేషన్ ఇవ్వలేదు. చిన్నప్పుడు శంభల నగరంలో పుట్టి తర్వాత భైరవ కాశీ నగరానికి వస్తాడా? లేకపోతే కల్కి పాత్ర అవతారానికి భైరవ సాయం చేస్తాడా... ఇలాంటి ఇంట్రస్టింగ్ విషయాలు తెలియాలంటే సినిమా వచ్చేదాకా వెయిట్ చేయాల్సిందే.

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)

నిర్వహణ :
స్వర్ణకంకణ సన్మానిత,
జ్యోతిష్య చూడామణి,
జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద
డా॥ఈడ్పుగంటి
పద్మజారాణి
91 9849250852,
91 7506976164
padma.suryapaper@gmail.com



# 2.6.2024 నుంచి 8.6.2024 వరకు



## మేష రాశి
అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

వారం ప్రారంభంలో దూర ప్రదేశ మిత్రుల కోసం ఖర్చులు అధికంగాఉంటాయి. గృహ సంబంధ కొత్త వస్తువులు కొనడానికి, వాహనముల కొరకు వెచ్చిస్తారు. వ్యక్తిగత శ్రద్ధ కొరకు, సమంత విషయాలకై ఆలోచనలు చేస్తారు. తల్లిని సంప్రదిస్తారు. బంధువులను కలుస్తారు. ఉద్వేగాలని అదుపు చేసుకోవాలి. వారం మధ్యలో విద్యార్థులకు అనుకూలం,ఉన్నత విద్యకి ప్రయత్నం చేసే వారికి అవకాశాలు, ఆరోగ్యం శ్రద్ధ అవసరం, ఆకస్మిక ఖర్చులు, దూర ప్రయాణాలు పెద్దలని గురువుల్ని కలవడం, నూతన అంశాలను తెలుసుకుంటారు. విరాళాలు ఇస్తారు. ఆధ్యాత్మిక ప్రదేశాలను భాగస్వామితో కలిసి సందర్శిస్తారు. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గర ప్రయాణాలలో నూతన పరిచయాలు. వారం చివరిలో ఎదురుచూస్తున్న ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయి.



## వృషభరాశి
కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

ఈ రాశి వారికి వారం ప్రారంభంలో ఇతర దేశంలో ఉండే మిత్రుల వల్ల లాభదాయకంగా ఉంటుంది. ప్రయాణాలు బాగుంటాయి. సోదరులు సహకరిస్తారు. జర్నలిస్టులకు బాగుంటుంది. వ్రాతలకు తగిన గుర్తింపు గౌరవం లభిస్తుంది. ఎదురుచూస్తున్న ఒక ఆహ్వానాన్ని అందుకుంటారు. కమ్యూనికేషన్ వల్ల లాభం ఉంటుంది. వారం మధ్యలో భాగస్వామ్య వ్యవహారాలలో కొంత చికాకులు మానసిక ఆందోళన, పూర్వం ఇచ్చిన ధనం తిరిగి రావడం కష్టం. నమ్మిన ఆత్మీయులతో ఘర్షణ. వారం చివరిలో ఆకస్మిక ధన లాభం, ఆరోగ్యం బాగుంటుంది, ఆత్మీయుల సహకారం. దగ్గర ప్రయాణాలు ఆనందాన్ని కలిగిస్తాయి. సంతానం అభివృద్ధికరంగా ఉంటుంది. కుటుంబ అంశాలలో స్నేహితుల సహకారం.



## మిథున రాశి
మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో వృత్తి పరంగా ఆదాయ అభివృద్ధి పరంగా ఉంటుంది. కుటుంబంలో వ్యక్తులకి దూర ప్రదేశాలలో వృత్తి కొరకు చేసే ప్రయత్నాలు కొంతవరకు ఫలిస్తాయి. వారం మధ్యలో భూమి స్థిరాస్తులకు సంబంధించిన పెట్టిన పెట్టుబడుల మీద ధనాన్ని అందుకుంటారు. కుటుంబ ఆదాయం అభివృద్ధికరంగా ఉంటుంది. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. పోటీలలో ఆశించిన ఫలితాలు లభిస్తాయి. కుటుంబ వ్యక్తుల సహకారం ఆనందాన్ని కలిగిస్తుంది. వారం చివరిలో వృత్తిలో బాధ్యతలు అధికంగా ఉంటాయి. భాగస్వామ్య వ్యవహారాలలో ఘర్షణాత్మకంగా ఉంటుంది. సంతానానికి విద్యకి సంబంధించి ఆలోచన, వారికి సంబంధించిన పోటీలలో శ్రమతో నెగ్గుతారు.



## కర్కాటక రాశి
పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో దూర ప్రదేశాల నుంచి వ్యక్తిగత అంశాలకు సంబంధించిన విషయాలలో ఆశించిన విషయాన్ని అందుకుంటారు. వ్యక్తిగత గౌరవము శ్రద్ధ పెరుగుతాయి. పుణ్యబలాన్ని పెంచే దుర్గాదేవి పూజలు చేస్తారు. దూర ప్రయాణానికి సంబంధించి ఏర్పాటు చేసుకుంటారు. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన చేస్తారు. వారం మధ్యలో పోటీలలో నెగ్గుతారు వృత్తి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఊహించని అవకాశాలు ఆనందాన్ని కలిగిస్తాయి. సంతనానికి సంబంధించిన విషయాలు, వారి ఉన్నత విద్యకు సంబంధించిన అంశాలు ఘర్షణాత్మకంగా ఉన్నప్పటికీ ఆశించిన ఫలితాలు అందిస్తాయి. గురువులను సంప్రదిస్తారు. వ్యక్తిగత ఆకర్షణ గౌరవం శ్రద్ధ. ఖర్చులు అధికంగా ఉంటాయి. దూర ప్రదేశాలలో ఉండే తోబుట్టువులతో సంప్రదింపులు చేస్తారు.



## సింహ రాశి
మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో ఆరోగ్యానికి సంబంధించిన ఖర్చులు, ముఖ్య విషయాలలో నిర్ణయాలలో ఇబ్బందులు, ప్రయాణాలు వాయిదాలు చికాకును కలిగిస్తాయి. కొత్త వ్యక్తులతో పరిచయాలు చేసుకునేటప్పుడు ఆచితూచి వ్యవహరించాలి. తల్లిదండ్రులని సంప్రదిస్తారు. తండ్రికి సంబంధించిన ఖర్చులు అధికంగా ఉన్నప్పటికీ, వారి వ్యక్తిగత గౌరవం అధికంగా ఉంటుంది. సమాజ సేవ చేస్తారు. గృహ వాహన విద్య విషయాలలో కొంతమేర ఖర్చు అధికం. భాగస్వామ్య వ్యవహారాలలో కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. వృత్తిపరంగా బాధ్యతలు శ్రమ బడలిక అధికంగా ఉంటాయి. సమయానికి ఆహార స్వీకరణ, తగిన విశ్రాంతి అవసరము. సంతానానికి నూతన వృత్తికి అవకాశాలు. దూర ప్రదేశంలో ఉండే బంధువులు ఇంటికి వస్తారు.



## కన్యా రాశి
ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో స్నేహితులతో లాభ ప్రధముగా నిర్ణయాలు తీసుకుంటారు. గుర్తింపు గౌరవం కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. సంఘ సేవ చేస్తారు. భాగస్వామి వ్యవహారాలలో ఒక నిర్ణయానికి వస్తారు. ప్రయాణాలు కొరకు ఆలోచనలు చేస్తారు. విదేశాల నుంచి ఒక వార్త ఆహ్వానాన్ని అందుకుంటారు. భూమికి సంబంధించిన విషయాలలో పెట్టుబడుల నిమిత్తం ఆలోచనలు, తోబుట్టులతో ఘర్షణ రాకుండా జాగ్రత్తలు, తీసుకోవాలి. మిత్రులతో మాటల వల్ల అపార్థాలు రాకుండా ఆచితూచి వ్యవహరించాలి. జీవిత భాగస్వామికి గుర్తింపు గౌరవం. వృత్తిలో మార్పులు. కుటుంబ వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. తండ్రి గారి సహకారం బాగుంటుంది. పెద్దల ఆశీస్సులు దైవారాధన, దూర ప్రయాణాలు, ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన, వ్యక్తిగత అభివృద్ధి.



## తులారాశి
చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో పోటీలలో నెగ్గుతారు. వృత్తిపరమైన అభివృద్ధి. దూర ప్రదేశాలకు ప్రయాణాలు. క్రీడాకారులకు అనుకూలం. మధ్యలో వృత్తిపరంగా భాగస్వామికి అనుకూలం గా ఉంటుంది. కుటుంబ వ్యక్తులతో ఘర్షణ రాకుండా జాగ్రత్త వహించాలి. కొలీగ్స్‌తో, మహిళ అధికారులతో విభేదాలు రాకుండా, వృత్తిపరంగా చికాకు లేకుండా, ముందుకు వెళ్లాలి. ముఖ్య విషయాలలో సహాయ సహకారాల కోసం రాజకీయ నాయకులను సంప్రదిస్తారు. తండ్రి గారి ఆరోగ్య శ్రద్ధ అవసరం. ఆకస్మిక ఖర్చులు అధికం. మాటల వల్ల అపార్థాలకి అవకాశం. నూతన బాధ్యతలు శ్రమ అధికము. సోదరుల సహకారాన్ని కోరుకుంటారు. గృహ వాతావరణం, సంతానం విద్య కొంత చికాకుగా ఉన్నప్పటికీ సమయం స్ఫూర్తిగా అన్నిటిని అధిగమిస్తారు.



## వృశ్చిక రాశి
విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో కుటుంబ సభ్యులకు సంబంధించి ముఖ్యంగా సంతాన పరమైన విద్యా, ఆరోగ్య సంబంధిత ఆందోళన కొంచెం అధికంగా ఉంటుంది. మీరు చేస్తున్న ఆలోచనలు మీకే వ్యతిరేకంగా అనిపిస్తాయి. దూర ప్రదేశాల్లో ఉండే తండ్రికి సంబంధించిన బంధువుల వైపు నుండి సమాచారాలు సలహాలు చికాకు తెప్పిస్తాయి. ఇక అశాంతి, ఇమ్యూనిటీ పెంచుకోవాలి ఆరోగ్యం మీద తగిన శ్రద్ధ అవసరము. వృత్తి పరంగా అధిక బాధ్యతలు శ్రమ. నిద్రలేమి. వారం మధ్యలో భాగస్వామ్య వ్యవహారాలు, భాగస్వామికి సంబంధించిన ప్రయాణాలు, సంతాన సంబంధ అంశాలు, వృత్తిపరమైన బాధ్యతలు, వ్యక్తిగత ఆరోగ్యం, రుణాలకు సంబంధించిన విషయాలు, ఇన్సూరెన్స్ మొదలు పెట్టుబడులకు సంబంధించిన విషయాలు, ఉన్నత అధికారులతో వ్యవహారాలు అన్ని ఒకేసారి ఎదుర్కోవాల్సిన పరిస్థితి



## ధనస్సు రాశి
మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరాషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలో గృహ వాహన సంబంధ విషయాలలో ఖర్చులు అధికంగా ఉంటాయి. బంధువులు వస్తారు. వాహనములను తగిన శ్రద్ధ అవసరము. తల్లి ఆరోగ్యం మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తారు. సంతానానికి సంబంధించి విద్య పరంగా ఖర్చులు ఉంటాయి. మీ వద్ద ముందు రుణములు తీసుకున్న వారు చెల్లించడంలో జాప్యం ఉంటుంది. ఆలోచనలు ఘర్షణ గా ఉంటాయి. వారం మధ్యలో రోగ నిరోధక శక్తిని పెంచుకుంటారు, దూర ప్రదేశాల నుంచి ఆహ్వానాలను అందుకుంటారు. విద్యార్థులు పోటీలకు సిద్ధమవుతారు. భాగస్వామ్కి వృత్తిపరంగా నూతన అవకాశాల కోసం చేసే ప్రయత్నాలు కొంతవరకు ముందుకు వెళ్తాయి. తండ్రి పెద్దల సహకారం బాగుంటుంది. రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తులు సహకరిస్తారు. పాత రుణాలు చెల్లిస్తారు.



## మకర రాశి
ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో వృత్తి పరంగా దూర ప్రదేశాలలో నూతన అవకాశాలు. మిత్రులు సహకరిస్తారు. క్రీడలలో అభిరుచి పెరుగుతుంది. ఘర్షణ మనశ్శాంతి తగ్గుదల. వాహనాల నడిపేవారు తగిన శ్రద్ధ తీసుకోవాలి. భూమి మొదలైన వాటి మీద పెట్టుబడుల కోసం ఆలోచనలు చేస్తారు. నూతన వ్యక్తులను నమ్మి నిర్ణయాలు తీసుకోవద్దు. అమ్మకం కొనుగోలు విషయాలలో ఆచితూచి వ్యవహరించాలి. వారం మధ్యలో తోబుట్టువులు సహకారం, దూర ప్రయాణాలు లభిస్తాయి. ఆర్థికంగా అభివృద్ధి కరంగా ఉంటుంది. మీరు తీసుకునే నిర్ణయాలలోనూ, సంతాన సంబంధ విషయాలలోనూ ఘర్షణ ఉంటుంది. తండ్రి వైపు నుంచి సహాయ సహకారాలు వృత్తిపరంగా గౌరవం సిద్ధిస్తాయి. సంతానం విద్యాపరంగా కొత్త నిర్ణయాలు



## కుంభ రాశి
ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో వృత్తిపరమైన ఆదాయాన్ని అందుకుంటారు. మాటల వల్ల అపార్థం రాకుండా జాగ్రత్త వహించాలి కుటుంబ వ్యక్తుల మధ్య వాతావరణం ఘర్షణాత్మకంగా ఉంటుంది. ఖర్చులు కొంత అధికంగానే ఉండొచ్చు. వృత్తికి సంబంధించిన విషయాలలో మిత్రుల సహకారం, సలహా సంప్రదింపులు. కమ్యూనికేషన్ బాగుంటుంది. రచయితలకు జర్నలిస్టులకు కొంత గుర్తింపు. నూతన పరిచయాలు. మధ్యవర్తిత్వం వహించడం జాగ్రత్తలు తీసుకోవాలి. దగ్గర ప్రయాణాలు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. వారం చివరిలో విద్యార్థులకు కొంత శ్రమ మీద అనుకూలం. తల్లితండ్రులు తగినట్లుగా సహకరిస్తారు. ఆర్థిక విషయాలలో కొంత మెరుగు. కుటుంబ సభ్యులకు దూర ప్రదేశాలలో వృత్తిపరంగా నూతన అవకాశాలు.



## మీనరాశి
పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. విదేశాలలో ఉండే సంతానం సహకరిస్తారు. స్వవిషయాల మీద శ్రద్ధ అధికంగా తీసుకుంటారు. స్వార్థపూరిత ఆలోచన లేకుండా ఇతరులకు సలహాలు ఇవ్వడం వల్ల మీ గౌరవం అధికము అవుతుంది. కుటుంబ వాతావరణం బావుంటుంది. అయినప్పటికీ మాటల వల్ల అపార్థాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మీ తండ్రి గారికి గౌరవం కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. వారి సహకారం మీకు అందుతుంది. దీర్ఘకాలికి పెట్టుబడుల కొరకు ఆలోచనలు చేస్తారు, సోదరు వర్గంతో ఘర్షణ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, గవర్నమెంట్ వృత్తులలో ఉండే వారికి ఉన్నత అధికారులతో చర్చలు సంప్రదింపులు ఆశాజనకంగా ఉంటాయి. మిత్రులు తోబుట్టువుల నుంచి బహుమానాలు అందుకుంటారు.


కీర్తి శెట్టి